# Andhra Jyothi

## బీఎస్ఎన్ఎల్‌లో 2510 జేటీవో పోస్టులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్‌లో జూనియర్ టెలికం ఆఫీసర్ (జేటీవో) పోస్టుల నియామకాలకు ప్రకటన వెలువడింది. మొత్తం 27 సర్కిళ్లలో 2510 పోస్టులను గేట్-2017 మార్కుల ఆధారంగా భర్తీ చేయనుంది. బీటెక్/బీఈ (టెలికాం/ఎలక్ట్రానిక్స్/రేడియో/కంప్యూటర్/ఎలక్ట్రికల్/ఐటీ/ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్) లేదా తత్సమానమైన విద్యార్హత లేదా ఎమ్మెస్సీ (ఎలక్ట్రానిక్స్)/ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. దరఖాస్తు చేయదలుచుకున్న అభ్యర్థులు గేట్-2017 పరీక్షలో సీఎస్, ఐటీ/ఈసీ/ఈఈ, ఐఎన్‌లలో ఒక పేపర్‌ను ఐచ్ఛికంగా ఎంచుకోవాలి. బీఎస్ఎన్ఎల్ అధికారిక వెబ్‌సైట్ www.externalexam.bsnl.co.in లో పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు 01-12-2016 నుంచి అందుబాటులో ఉంటాయి.